"ఏం చేస్తున్నా వన్నయ్యా?"

"ఇదిగో యిదోయి తమ్ముడూ!"

"నోటితో చెప్పకూడదూ?"

"కళ్లతో చూడకూడదూ?"

"........అయితే, నాటకం చూసే అవకాశం సంపాదాం?"

"కాకపోతే మానసవాళ్లకి చెప్పాలంటావా?"

"......................"

"......................"

"నాటకం చూడవూ?"

"ఏ మిస్త్రారు మాస్త్రీ?"

"క్షమ!"

"..... ......................"

"రఘునాథా గోరగా వచ్చిన నాటకం"

"......................"

"చూడాలంటే మళ్లీ యింతిల్లో కొరుకుతావూ?"

"టిక్కెట్టుకోసం ఖర్చుపడే రూపాయలు కావాలంటే మళ్లీ మన చేతికి వస్తాయా?"

"నీకెంతసేపూ డబ్బుగంధిపప్పు ముచ్చటే నను."

"రాఘవాచారి యెందుకు వచ్చాడంటావ్?"

"వొక పేదవిద్యార్థికి సాయంచెయ్యడానికి"

"అలాగా?......అయితే యింటిదగ్గర్నుంచే తెచ్చాడా డబ్బు?"

"వా! కోట్ల విలవైన ప్రశ్న వేశావ"

"......................"

"ఇదిగో, ఎక్కణ్ణుంచి మరిదీ?"

"ఇంటిదగ్గర్నుంచే నమ్మా!"

"..........కాళ్లు కడుక్కో"

"కాలాయిదగ్గర్నుంచే వచ్చాను......నువ్వు కష్టపడ నక్కర లేకుండా మునిసిపాల్టీ వాళ్లే రేంపొటుచేశారు మీనుమ్మంలోను, మీ యింటికి వచ్చి చెప్పా లంపినా కాళ్లు కడుక్కోడానికి."

"ఇం కేమీ లేవుట్రా వలాంటి రేంపొట్లు?"

"మేరువు దీపం ... సరిగా మీ ముఖ్యం లోకే పడం మొలిచినట్టు"

"ఇంకా?"

"......ఇం కేమీ తోచదు లేదు నాకు"

"......................"

"ఇరుకు. ...."

"ఇప్పుడే ఏమంత్రి?"

"ఇం రావుచిరా?"

"... అయితే ... ... వచ్చాను; కాని..."

"అప్పు పెరగా వచ్చి రామునిమిదన్నర దాకా రమే ఎక్కడ్రాపిక పల్లు తోముతున్నావూ?"

"... మనిషి మీద మనిషి చూస్తున్న మాను న్నాం. ... నా శరీరం అంతటా ... చేసినట్టయిపోయింది. అంచేత ... గాలి వేస్తే కాని ... యిప్పటి దాకా గోదావరి గట్టున కూచుని, ... చేసి—"

"మీ అన్నయ్యతో కబుర్లు చెబుతూ ఉండు. నిమిషంలో వంట చేసేస్తాను, వవ్వవీరా?"

"అప్పుడే మీ భోజనా లయిపోయాయా ఏమిటి?"

"ఇవాళ కొత్త, నువ్వొరగందా?"

"పాపం, మళ్లీ నా కోసం—"

"వేపాలకి పోక, కుర్చీ అలా ముందువాలోకి లాక్కుని ..."

"ఇదిగో, యిలా కూచో. ఎలాగా శ్రమపడుతున్నావు; కనక కాస్త తొరగా—"

"ఏ మంత తొందర?"

"నాటకం చూడ్డానికి వచ్చాను. ఎనిమిది దాటిం దప్పుడే"

"మరి మా చెల్లాయిని తీసుకు వచ్చావు కావేం?"

"పెళ్లికి నడుతూ పిల్లిని—"

"నిజమే. కుక్కకి పిల్లెందుకూ?"

"....................."

"కూడో........."

ఇలా అంటూ, కామేశ్వరి, గిరుక్కున మళ్లి యింటోకి చక్కా వెళ్లింది. చుట్టం వొక విధంగా సగం చచ్చి కుర్చీలో కూలపడ్డాడు.

౨

ఇదంతా చూశాటప్పటికే విసే టప్పటికీ విశ్వనాథానికి వొళ్లు రవులుకు పోయింది. అసలు రాజమహేంద్రవరం బదిలీఅయినప్పణ్ణుంచీ చుట్టా లంటే అతనికి డోకు పుట్టింది. పైగా, అన్ని విధాల అనాదరం చేసినా కణాయించుకునే కూచున్న చుట్టానికి ఆతిథ్యం యివ్వడం అతనికి బుద్ధి తక్కువగా తోచింది.

మధ్యాహ్నం కూడా వొక టిలాగే తటస్థించింది. నాటితో ఆధునికాంధ్రకవిపండితసభ ఆఖరు. ఆపూట అతనికి నచ్చిన కవులు తమ రచనలు స్వయంగా చదువుతారు. అంచేత కాస్త నవరైన స్థలంలో కూచోవాలని వొంటి గంటకే వెళ్లా లనుకున్నారు మొగుడూ పెళ్లామూనూ. సరిగా అలాగే బయలుదేరారు కూడానూ. ఇంతే కాకుండా శిరోజ్యోత్స్నాసుక్క పుచ్చుకుని అతను బరి డెక్కాడు. ఆమె యెక్కబోతోంది. ఇంకా యెక్కబోతోం దేమిటి, యీ మాట అనేటప్పటికి యెక్కనే యెక్కింది; కాని యింతలో—రొగడా వూపుతూ జట్కావాడు "తప్పుకోండి బాబయ్యా!" అన్నాడు. అది విని యెవరా అని చూడగా, బుజం మీద మూటా, వొంటినిండా చెమటపోడికలూ, శూన్యముఖంతో ఆమె మేనమామ తయారూ. పైగా ఆయన బండి నడక్కి వచ్చి "నిన్నరాత్రి కూడా భోజనం లే" దంటూ వారికాళ్లకి బందాలువేశాడు.

కామేశ్వరి చాలా చురుకైన మనిషే. చెయ్యవలసినపని నిమిషాలమీదే చేసేస్తూ వుంటుంది. అయినా తన భోజనం అయేదాకా వుండి తరవాత ప్రత్యేకంగా కూచుంటే కొంచె మేనా ఆలస్యం కాకమాన దని ఆమెని తనతోనే కూచోబెట్టుకున్నా డత నీ పూట. అక్కడికి స్థలశుద్ధి చేసి, వంటిల్లు విడిచిపెట్టడాని కామెకి అతని అంచనా కంటే మరో రెండు నిమిషా లెక్కువే అయింది. ఎలా గేనా యీ ఆలస్యం కూడదీసుకోవాలని అతివేగంగా చీర సింగారించుకునీ, జడలో మల్లెదండ సవరించుకునీ, మొగానికి మంచు మీగడా, బట్టలికి సెంటూ రాసుకునీ, అతని చొక్కాకీ, కండువాకీ గూడా కాస్త సెంటు రాసీ, తాంబూలపు పళ్లెం చేతబుచ్చుకుని తెరలోనుంచి భామవేషం లాగ ఆమె వాకట్లోకి రాబోయేటప్పటికి మళ్లీ యీ కందారాజు సిద్ధం.

అయినా, అతను పై కేమీ మాట్లాడకుండా, అక్క సృంతా మనస్సులోనే జీర్ణం చేసుకుంటూ రామదాసునాటకం చదవసాగాడు.

అయిదు నిమిషాలయింది. చుట్టం, జరిగిం దంతా అప్పుడే మరిచిపోయాడు. పైగా వూరికే కూచోలేక పోయాడుకూడాను.

"విశేషా లేమి టన్నయ్యా?"

"వరసపెట్టి నా పని కూడా పాడుచెయ్యాలా?"

"ఇవాళ మహాచిరాకుగా వున్నా వేమిటోయ్?"

"తెలిస్తే తెలిసినట్లు మసులుకో. లేకపోతే—"

"క్షమించు"

."

."

."

"ఈ వొక్కటీ చెప్పు, యిక నీ జోలికి రాను. మొయిలు వేళ దాకా కూచోవలసిం దేనా, నాటకం ముగిశాటప్పటికి బస్సు లే మేనా బయలుదేరతాయా?"

"నన్నేనా విడిచిపెట్టా వనుకున్నాను"

"అంటే?"

"మళ్లీ మొదలా?"

"ఏమిటో ద్వంద్వార్థంగా వుంటున్నాయి నీ మాటలు"

"నేను సూటిగానే—వొక్క అర్థంతోటే మాట్లాడుతున్నాను. రెండో అర్థం తోచవలసిన సందర్భం నీలోనే వుంది."

"అదేదో కాస్త చెబుదూ నలిపి చంపకా"

"అది వూహించుకోవలసిందే కాని వినవలసింది కాదు."

"......................"

చుట్టానికేమీ బోధపడలేదు. అలా అని వూరుకున్నా బాగుండిపోను; కాని వున్నట్టుండి, వక్క వక్క యేదో-అన్నట్టు పేరుపడ్డ నటకుల ననుకరిస్తూ వానిరాగాలు మొదలు పెట్టా డతను.

"ఏమాత్రమోయి వేదం?"

"అంటే?"

"ఎంతకి వొప్పుకుని వచ్చావూ?"

"దేనికి?"

"వేషం వెయ్యడానికి"

"ఏమిటోయ్ నీ ధోరణి?"

"నీ సంగీతం చూసి నీ భాగం చింతన చేసుకుంటున్నావేమో అనుకున్నాను లే"

"అదా నాయనా, యిందాకణ్ణుంచీ చిర్రాబుర్రా. నీ చదువుక్కి అడ్డు వచ్చానా!"

"తెలిశాకే నా మానేవా మరి?"

"......................"

## 3

"మా చెల్లి యింకా వంటింట్లోనే వుందా యేమిటి మరిదిగారూ?"

"వంటింటికి తాళంవేసి అరగం టయింది; కాని మళ్లీ తియ్యవలసివచ్చింది"

"ఏం?"

"చుట్టం వచ్చాడు"

"ఎవరూ? ఏ మవుతారూ?"

"అడిగో, అతనూ. మా పింతల్లి కొడుకు"

"ఎందుకు వచ్చారూ?"

"నాటకం చూడ్డానికీ వూరూ, భోజనానికీ మా యింటికీ—"

"చుట్టపు మాపులకి కాదుటండీ?"

"ఇప్పు డలాంటి సందర్భం యేమీ రాలేదు లెండి"

"అయితే, చెల్లాయి మళ్లీ వంట చేస్తోం దన్నమాట. ఆ ప్రవ్వనప్పు డందుకా?"

"మామూలుపొయ్యిమీద వండితే, పాపం, మా వాడి కాలస్యం అయిపోతుం దని.—"

"ఇంత పొద్దు పోయి వచ్చారేం వారూ?"

"పెందరాడే రావడానికి పొయి దగ్గిర కూచోవాలా, పైపని చెయ్యాలా?"

రుక్కమ్మ విశ్వనాథంధోరణిలో కొంచెం యుద్దేవాలక్షణం వుండడం గమనించి సంగతి కనిపెట్టేసింది.

"తొమ్మిది కాదుటండీ యిప్పుడూ?"

"........నాలుగు నిమిషాలే తక్కువ"

"......................"

"మరిదీ! యెసరు కాగింది, బియ్యం పొయ్యడం-"

"సేనాధిపతికి యుద్ధవార్తల్లాగ, వంట యేకాడికి వచ్చిందో యెప్పటికప్పుడు మీ మరిది గారికి నివేదించాలా యేమిటి చెల్లాయీ?"

"ఇదిగో, అక్కయ్యగారే? ఇంట్లోకి రండి"

"కబుర్లు మొదలుపెడితే వంట మరిచిపోతావు నువ్వు. వొదినగారి నిక్కడే కూచోనియ్యి"

"పోనీ, మీరే చెప్పుకోండి ఆ కబుర్లన్నీని"

"........బియ్యం నేను కడిగిపెట్టనా చెల్లీ ?"

"పీట వెయ్యడాని కొకర్నీ, మంచినీళ్లు పెట్టడానికి మరొకర్నీ, మడిబట్ట అందించడాని కింకొకర్నీ కూడా సాయం తెచ్చుకోండి వూళ్లోకి వెళ్లి మీ రిద్దరూను"

"ఎండ రెంత కష్టపడకపోతే మీ అన్నదమ్ము లికి కూచున్నచోటికి కుంభం వస్తుంది మరిదిగారూ ?"

"మీ రెంత కంగారుపడ్డా యివాళ పుణ్యకాలం యెలాగాదాటిపోతుంది"

"తక్కిన అరగంటా కూడా యిక్కడే అయిపోతుం దంటూరా యేమిటి?"

"అరగంటలో తేలితే ఘనుల్లమే. మీ రెంత ఆదరాబాదరాగా చేసినా అన్నం వుడకాలా? తరవాత బంతి వెయ్యాలా? మావాడు మొగమాటపడి సగంసగం తిని లేచిపోకుండా జాగ్రత్తగా వడ్డించాలా? ఇల్లు రేపు బాగుచేసుకుందా మనుకున్నా అతను ఉక్కిరి బిక్కిరి కాకుండా నిదానంగా భోజనం చెయ్యాలా?"

"అవును మరి. మొగాళ్లు నిమిషంలో పట్టు పంచె కట్టుకుని పీటమీదకి తయారవుతారు. ఆడాళ్ల తిప్పలేం తెలుస్తాయి మీకూ?"

"అలాగేం పాపం? మొగాళ్లెన్నెన్ని తిరుగుళ్లు-"

"సెబాస్! వున్నమాట అన్నారండీ మరిదిగారూ!"

"అయితే, నువ్వు మా కబుర్లు వింటూ నుంచోడమేనా, వెళ్లి బియ్యం కడిగి యెసట్లో పొయ్యడం వుందా? అవతల మావాడి కింకా యే మేం పనులు మించిపోతున్నాయో —"

"తెలిసింది, అన్నయ్యా, నీ ధోరణి యిప్పటికి బాగా తెలిసిపోయింది. వొక్క పూట భోజనం భాగ్యానికి నువ్విలాగ మొగంమాడుకుంటూ వనుకో లేదు నేను. ఇందాకణ్ణుంచీ అన్ని గడుసురాకడలు రాకపోతే స్పష్టంగానే చెప్పెయ్యరాదూ? రానూ పోనూ రూపాయిపావలా రైలుకీ, మూడు రూపాయలు నాటకానికీ, మరో అర్ధరూపాయ సోడరుకీ ఖర్చుపెట్టితలచినవాణ్ణి నాలు గణాల డబ్బులు హోటలువాళ్లకి పారెయ్యలే ననుకున్నావా యేమిటి? వెతుక్కుంటూ వచ్చినందుకు—చాల్లే నేర్చుకు పోయావ్! నువ్వింత పరమలోభి వని నే నెప్పుడూ అనుకోలేదు. ఇక నీసమ్మక్కంలో అడుగుపెడితే అడుగు........ఆడాళ్లతో సరిగా ఆడేశావ్ భాగోతం!.............."

"........................"

## ౪

"ఇప్పటికి బుద్ధి వచ్చిం దబ్బాయికి"

"బుద్ధి వచ్చినవా డలాగే మాట్లాడతాడా వొదినగారూ ?"

"కాకపోయినా, మీరు తెగేదాకా లాగుతారండీ"

"ఆమాట మీ అక్కయ్యగారి నన మనూ"

"అయితే, మధ్యాహ్నానికి మధ్యాహ్నమూ, యిప్పటి కిప్పుడూ యీ చుట్టాల వుప్పెన యేమిటి చెల్లాయీ ?"

"....................."

"వూరుకుంటా వేం ?...జవాబు చెప్ప వేం ?"

"వచ్చిపిల్ల చెల్లెమ్మ యేం చెబుతుంది లెండి పాపం. వాళ్లకి తెలవాలి; కాని తీరా యింటికి వచ్చాక వండడం తప్పుతుందా, పెట్టడం మానేస్తుందా ?"

"నిజమే. వండకా తీరదు; పెట్టకా తప్పదూ; కాని చుట్టాల కయితేన్నీమాత్రం హద్దు వుండొద్దుటండీ ?.....ఫలహారం మొదలు ప్రతీ పూటా రెండ్రో వంట చేస్తున్నావా లేదా నువ్వు ?..............నాకికీ చెయ్యడం మాటలతో వుండిలెండీ ?"

"ఇక వూళ్లన్నీ చాటేస్తాను. అమ్మలక్క లందరూ నన్ను ఆడిపోసుకుంటారు, మీ కేం?"

"రావడం మానేస్తే యేం చేసినా సరే. ఏమంటారు వొదినగారూ?"

"చాటేస్తాను, చాటేస్తా నంటే చాటేస్తే మంచిదే కాదుటమ్మా చిట్టితల్లీ?"

"మనస్సులో తిట్టుకుంటూ చేరనివ్వడం కంటే గ్రహించుకోని వాళ్ల కిలాగే చెయ్యాలి. కాకపోయినా మీరు నన్ను లోకువ అంటే నన్నెరిగినవాళ్లెవళ్లైనా నమ్ముతారా? నమ్మరా రే అనుకోండి. నా సంసార భారం మోసేవాణ్ణి నేను. కష్టసుఖాలు తెలిసినవాళ్లెవళ్లూ యిందులో నన్ను కాదనరు."

"కానివ్వండి మీరు లెక్క చెయ్యనక్కర్లేదు.....పొద్దుపోయిందాకా అల్లాయిప్పాగా తిరిగి—"

"పోనీ, మీరు హోటల్లో మింగినిరా, మధ్యాహ్నం వచ్చిన వారిలాగ?"

"అలాంటివాళ్లైతే నాటకంకోసం అంత దూరాన్నుంచి గుంపులు గుంపులు చేసుకు వస్తారటండీ?"

"అది అలా వుంచగా నీ రంపెగా మీ మరిది గారికీ, అంతకంటే నాకూ ఆచారం తక్కువ అని మాటిమాటికీ చెప్పుతూనే వుంటారు రక్కయ్యగారూ!"

"నే నొకటి చెబుతా విను చెల్లీ! మన వాళ్లకి మర్యాదా, మోతాదూ తెలవవు. ఎప్పటి కైనా యిలాగే చేస్తేకాని యిది నిలిచిపోదు. "ఇంతలోకే సంసారం దిగదీస్తుందా" అని కాదు యిక్కడ ఆలోచించతగ్గది. ఆపది అస్తమానూ పొయిదగ్గర పడి కొట్టుకోవలసిందేనా? ఏపనిమీద పట్నం వచ్చినా భోజనానికి తయారా? వేళా, పాళా—"

"పని వుంటే గాని నేను చుట్టాల యింటికి వెళ్లను. నేను కాకినాడ వెడితే మా చెల్లెలి యింట్లోనే వున్నా నేను హోటల్లో భోజనం చేసి తరవాత దాన్ని చూడ్డానికి వెడతాను. నిజంగా యీకాలంవాళ్ల రకంగారి యింటికి నేను వెళ్లి పదేళ్లయిందండీ. వీళ్లూ, వీళ్ల వాళ్లూ నెల కో మాటైనా తప్పకుండా వస్తారు"

"అవునా చెల్లీ?"

"పదిహేను రోజు లయిందండీ పిల్ల నాన్న వచ్చి. పొద్దున్న వెంపరాడే కాలాలనీ, రాత్రి తొమ్మిది దాటాక వచ్చి, మూడు రోజులు నా నోముకలు విరిచే శారు."

"మూణ్ణాళ్లా?......ఇం కెందుకూ ఆడిపోసు కుంటారని నీకు బెంగ?"

"పెద్ద ముండావాడు, హోటల్లో తినడు" అని అప్పుడు నే నేమీ అనలేకపోయాను వొదినగారూ!"

"అలాంటివాళ్లు వస్తే కష్టపడడం ధర్మమే నండీ.....వో మా కేం జరిగిం దనుకున్నారు మరిది గారూ? రెండేళ్లకిందట బొంబాయినుంచి మాతమ్ముడు వచ్చాడు. రాకరాక వచ్చా డని బొబ్బట్లూ, పులిహోరా చేశా నాపూట. మీ అన్నగారు తాపితా కట్టుకున్నారు. మావాడు కట్టుకోబోతున్నాడు. ఇక నేను వడ్డించడమే తరవాయి. పీటలు పరిచి మంచినీళ్లు పెట్టి మావాడికోసం రెండో వెండికంచం తీస్తున్నా నినప్పెట్టెలోనుంచి. అలాంటప్పుడు యముళ్లలాగ అరుగురు చుట్టాలు వచ్చి—"

"అయ్యో!"

"అయ్యో అంటే యెద్దుపుండు కాకికినొప్పా?"

"వొకరికీ యిద్దరికీ కాదు ఆరుగురికి మళ్లీ వంట చెయ్యవలసిందే?...అప్పుడు మీ రేం చేశారక్కయ్య గారూ?"

"ఏమని చెప్పను? నా ప్రాణాలెగిరిపోయాయి. పిండివంట అందరికీ మానేద్దా మంటే మాత్రం మజ్జిగ చాలవద్దూ? అన్నం యెలాగా తప్పదు, కూరా చారూ అయినా చెయ్యాలా?"

"బాబోయ్!"

"ఏం? బాబో యసేదానవు నువ్విప్పు డంతా అయిపోయాక-సింగారించుకోడం కూడా అయినాక మళ్లీ మడి—"

"మడి కట్టానా యేమిటి?"

"వంట చెయ్యాలనుకున్నావా - ప్రారంభిం చావా లేదా?"

"................."

"నాకు మహా చెడ్డ కోపం వచ్చింది చెల్లీ అప్పుడూ. ఎవ ళ్లే మనుకున్నా సరే, పాపం వచ్చినా సరే అని "నేను వండలేను" అని మొండికేస్తు కూర్చు న్నాను—"

"బావగారు—"

"వారూ నాలాగే సిద్ధపడ్డారు. వారి దిరాకు చూశాటప్పటికి "యే మని పోతాలో బాబూ వాళ్లనీ" అని నేనే బేజారై పోయాను నిజంగా"

"మీ మరిదిగారయితే వాళ్లని తన్ని తగి లేసురు"

"ఆ వుపాయం నువ్వే చెప్పి వుందువు"

"చివరికి మేమూ అలా చేసినట్టే అయింది. అప్పు డేం జరిగిం దనుకున్నావ్ చెల్లీ? ఇదంతా పసి కట్టాడు మా తమ్ముడు. తిన్నగా బావగార్ని చాటుకు పిలిచి "నే నో వుపాయం చేస్తాను, మీరు గప్‌చిప్‌గా వూరుకోం డన్నాడు; కాని వాడేం అఘాయిత్యం మాట అంటాడో అని నా ప్రాణాలు పీచుపీచు మంటూ- చిన్నపిల్లాడు కదా అని అలా అనుమాన పడ్డాను; గాని యేం తమాషా చేశా డనుకున్నావు మావాడు? వాళ్ల దగ్గిరికి మెల్లిగా వెళ్లి "నేను హోట లుకి వెళ్లి వస్తా" నన్నాడు. వాళ్లు "అదేమి" టని వులిక్కిపడ్డారు. "చాకిరీ జరక్క మా అక్కా, బావా హోటల్‌నుంచి తెప్పించుకుంటున్నారు భోజనం" అన్నాడు మావాడు. దానిమీద మరిదిగారూ! వాళ్లకి పైప్రాణాలు పైనే యెగిరిపోయాయి. మొదట మొగ మొగాలు చూసుకున్నారు. తరవాత చూపుల్లో రక రకాల భావాలు చూపించుకున్నారు. చివరికి పట్టు పంచెలు బుజాలమీద వేసుకుని "మడిగా పెట్టే హోట లెక్క" డంటూ వాడివెంటపడ్డారు. తలుచుకుంటే నవ్వు వస్తోంది...అప్పు డేం చేశా డనుకున్నావు మా తమ్ముడు చెల్లీ? "నేను చాదస్తపు హోటల్లోకి రాను. వరదారావుహోటలుకి వెడతాను. మీ రలా వెళ్లి వీథి చివర అంగడి యెవ రేనా చూపిస్తా" రంటూ వాళ్లని సందు మళ్లించి నిమిషాలమీద యింటికి వచ్చే శాడు. తరవాత ముగ్గురమూ యేకబంతినే భోంచేశాం. అయితే: పొట్టలు చెక్క లయే టట్టు నవ్వుకోడమే గాని యేమీ తినలేకపోయాం"

"చేసిన బొబ్బట్లన్నీ మిగిలిపోయాయి కామోసు పాపం"

"మీ యిద్దరికోసమూ రాగా అప్పటి కప్పుడే భోజనాలు చేసేసి సినీమాకి వెళ్లిపోయారు మరి"

"అవు నవును, జ్ఞాపకం వచ్చింది; కాని మీ చెల్లాయికి ముట్టవలసింది ముట్టే పోయింది కామూ?"

"వోం లెత్తుగుః మన్నా సరే, మరే మన్నా సరే మమ్మల్ని, చెల్లాయికి పెట్టకుండా నే నేమీ తిన లేను సుమండీ"

"మన్నాడు మా అన్నగారు నన్ను కాఫీ హోటలుకి తీసుకు వెళ్లలేదు కామోసు"

"చూశావు టమ్మా చెల్లీ? మన కే మేనా- యిద్దర్లో వొక రేనా చెప్పారా?"

"చాటున యేం చేసుకుంటే తెక్కల్లోకి వస్తుం దక్కయ్యగారూ?"

"మరే. అదీ నిజమే......చివరి కే మయిందో విన్నావా? ఈసంగతి నాలుగు రోజులకే చుట్టా లంద రికీ తెలిసిపోయింది. అది మొదలు మాతో పని లేని వాళ్లు మాయింటికి రావడం మానేశారు"

"బతికారు"

"దీంతో మనకీ అలాగే అవుతుందం డోయ్!"

"కావా లనే కామా నా కోరికా?"

"......మరి మీ తమ్ముడు వెళ్లిపోయాక కూడా మన కాలస్యం యెందుకండీ"

"అవు నవును. చాలక్క, కందువా యిలా తే కామా"

"ఇంకా యెందుకు చెల్లీ ప్రవ్వు ఆ ప్పెయ్యకా?"

"వచ్చె వచ్చె........."

"అన్నగారు సిద్ధంగావున్నారా వొదినగారూ?"

"ఇంకా—అదుగో, మాటలోనే వచ్చారు మనవాళ్లు యింట్లో కూడా పండేళ్ల నాడు మన యింట్లో జరిగినట్టే జరిగిం దంటోయి సుమా దుగాను"

"ఏమిటి తమ్ముడు గారూ?"

"చుట్టాల గోలండీ. కోళ్లకి మంచీ వేడ్డా యేమీ లేవు. పట్నానికి రోజం పనిమీద వచ్చినా సరే భోజనానికి సిద్ధం. వొకడు తొమ్మిదింటికి కావాలంటాడు. వొకడు పొంటి గంటదాకా మానుస్తాడు—"

"వొకడు 'పెరుగు వడ్డించ వమ్మా వొదినా' అంటాడు. అవునా రుక్కూ?"

"పోనిస్తురూ, యేదో నోరు జారి వచ్చేసిందీ"

"అ దేమిటో చెప్పరూ అక్కయ్యగారూ?"

"ఏమీ లే దమ్మా! మా బావగారికి పెద్దమ్మమ్మ సవితి మనవడుట. వొకనాడు పొంటిగంటకి దిగి వచ్చి పప్పూ కూరా అయిపోగా పచ్చడీ, వూరుగాయలూ, పులుసూ వడ్డించాను. అంతా అయినాక "చల్ల వద్దు వదినా! పెరుగు పొయ్యవమ్మా!" అంటూ గునిశాడు పాపం"

"మామ్మో, మాతండ్రే"

"మళ్లీ చిన్నాడూ, చితకాడూ కాదు సుమా. పూర్తిగా యిరవై నిండాయి. పెళ్లాంతో కాపరం చేస్తున్నాడు. వొక బిడ్డ కూడా నేమో"

"పెరుగు మొగం యెరిగిన బాపతు కాదు సుమండీ అక్కయ్యగారూ!"

"అవు నమ్మా!......అప్పు డేం జరిగిం దను కున్నారు మరిదిగారూ?......అది కూడా మీరే చెప్పండీ"

"ఆమాట చెవిని పడేటప్పటికి నాకు వొళ్లు మండిపోయింది తమ్ముడు గారూ! కాని కొంచెం శాంతించి "చల్ల అయినా నాలుగు రోజుల నాటిది రా!" అన్నాను. "అయితే వద్దని చెబుతూ వాడు పులుసుతోటే భోజనం ముగించి లేచిపోయాడు"

"మనం యిలా కూచుంటే—"

"అవు నవును. ఈ మొగాళ్లతో యిదే చిక్కు. కబుర్లు కంటుకుంటే యిక అంతంటూ వుండదు. నువ్వు ముందు నడు చెల్లీ!"

"ఆడాళ్లు లేది నట్లాక భోజనాల దగ్గిర కాళ్లు చాచుక్కూచుని మరీ మొదలేస్తారు కాదూ మొగాళ్లు కబుర్లు రుక్కూ?"

"మా బాగా అడిగా రన్నయ్యగారూ!"

దీనికి జవాబు చెప్పక కామేశ్వరీ, రుక్కమ్మా వీధిలోకి వెళ్లి నుంచుని "ఇంకా రారేం మరీ?" అని గట్టిగా అడిగారు.

౫

ఇళ్లకి తాళాలు వేసుకుని సలుగురూ కబుర్లు చెప్పుకుంటూ బయలుదేరారు. కొంత దూరం వెళ్లాక కాళ్లకి కుచ్చెళ్లు కొంచెం అడ్డం వచ్చినట్టు నటించి కొంచెం వెనక్కి తగ్గి కామేశ్వరి, పక్కవాటుగా మొగుడికి తాంబూలం అందించి మళ్లీ రుక్కమ్మతో కలుసుకుంది.

కుర్చీలు రిజర్వు చేయించుకున్నారు కనక నాటకశాల అడుగు పెట్టడానికి సందు లేనంతగా నిండిపోయినా వారి కేమీ యిబ్బంది కలగలేదు.

పెద్దపెద్ద బండల్లోనుంచి సెలయేరు ముందుకి వెళ్లేటట్టు వారు మొగుడూ పెళ్లాం, మొగుడూ పెళ్లాముగా తప్పించుకు వెళ్లి, మొగుడూ పెళ్లాం, పెళ్లాం మొగుడూగా మొదటి వరసలో మహ్య దర్జాగా కూచున్నారు.

వారు కూచున్నారు. అంతే. నాటకం మొదలయింది

భోజనానికి లాగే నిక్కి నీలిగి వెళ్లాడు కనకచుట్టం, కుర్చీ దొరక్క రైట్ వింగు దగ్గిర గోనెసంచి పరిపించుకుని వునూగు మంటూ—ఈదంపతుల్ని చూసి నిర్ఘాంతపడిపోయాడు పాపం మానవుడు.

లోకల్ బోర్డు పరిపాలనమా ?

